



కా    విజయ భాస్కర్





కా.సాగర్



కా    భాస్కర్
(జె.యన్.యం)



కా    హెమీమా











కా వీరపాపన్న




కా భీమ్లానాయక్ (రమణ)




కా లింగమయయ (మూర్తి)




కా.జనార్ధన్



కా.లత (సుగుణ)



కా.బాబురావ్



కా.సుదర్శన్ (మద్దిలేటి)



కా.గంగారాం




కా.శంకర్



కా.శ్యాం(మెదక్)



కా.మధు (కొరియర్)



కా. ప్రసాద్ (నర్సింహారెడ్డి)



కా.రత్నం (మురళి)



కా.మాధవి




కా.నాగమణి



కా.సంధ్య (సుధ)



కా.శారద





కా.రఘు (మడావి జంగు)



కా.మధు (చిన్నరాజయ్య)



కా.మొర్రిలక్ష్మి

కట్టుకోవడానికి ప్రజలు ముందుకొస్తున్నారంటే వీరుల త్యాగాలను ఆవిష్కరించాలనే తపన వారికెంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇక కట్టుకున్న స్థూపాలను కాపాడుకోవడానికి మరింత పెద్ద యుద్ధమే చేయాల్సి వస్తున్నది.

నిజాంబాద్ జిల్లా మానాలలో ప్రజలు మహిళా అమరవీరుల స్థూపాన్ని కట్టుకున్నారు. ఆ స్థూపాన్ని కూలగొట్టడానికి పోలీసులు అనేక సార్లు ప్రయత్నించారు. కానీ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఆ స్థూపాన్ని నిలబెట్టుకుంటున్నారు.

వరంగల్ జిల్లా గూడిరేవులలో పోలీసుల కన్ను కప్పి కట్టుకున్న స్థూపాన్ని ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఆ ఊరికి పోలీసులు వచ్చారంటే చాలు ప్రజలు వెళ్లి స్థూపం చుట్టు కూర్చుంటారు. పోలీసులను స్థూపం దరిదాపుల్లోకి కూడా రానీయరు.

కరీంనగర్ జిల్లా మహా ముత్తారంలో తాము కట్టుకున్న స్థూపాన్ని పోలీసులు కూలగొట్ట కుండా వుండడం కోసం స్థూపానికి ఆనుకుని వుండేలా ఇండ్లు కట్టుకున్నారు.

కాని స్థూపాలు కూల్చడంలో ఓటమి పొందిన ప్రతిసారీ పోలీసులు మరింత పాశవికంగా నిర్బంధాన్ని ప్రయోగించయినా సరే స్థూపాల్ని కూల్చివేస్తున్నారు. బాంబులతో పేల్చివేస్తున్నారు.

ఈస్టు డివిజన్‌లోని అడ్డతీగల, రాజవొమ్మంగిలలో ప్రజలను విపరీతంగా కొట్టి మహిళలను అవమానించి వాళ్లతో స్థూపాలు కూల్చివేయించారు. తాము కట్టుకున్న స్థూపాన్ని తమ చేతులతోనే కూల్చివేయడానికి ప్రజలెంత చిత్రవధ అనుభవించి వుంటారో వారి చిత్ర వధ తప్పకుండా మరింత బలమైన ప్రతిఘటనగా మారుతుంది.

వరంగల్ జిల్లా మేడారంలో స్థూపాన్ని కూల్చేయమని ప్రజలను విపరీతంగా హింసించారు. ప్రజలు కూల్చేయడానికి నిరాకరించడంతో బుల్‌డోజర్లతో కూల్చివేసారు.

ఇలా ఎ. ఓ.బి లో దాదాపు 100 స్థూపాలను, ఉత్తర తెలంగాణాలో దాదాపు 80 స్థూపాలను కూల్చివేసారు.

ఈస్టు డివిజన్ రాజవొమ్మంగిలో స్థూపాన్ని కూల్చుతుంటే ప్రజలు ప్రతిఘటించడంతో దాన్ని ఆపివేసి మళ్లీ రిపేరు చేసి పోలీసు 'అమరుల' స్థూపంగా మార్చివేసారు.

ప్రజా శతృవులకు కాపలా కాసే పోలీసు కుక్కలకు ప్రజలు ఎన్నటికి స్థూపాలు కట్టరు. ప్రజలు కట్టుకున్న అమరుల స్థూపాలను పోలీసులు తమవిగా చేసుకోవడం కంటే హాస్యాస్పదమైనది, దుర్మార్గమైనది మరొకటి లేదు.

ఉత్తర తెలంగాణాలో స్థూపాల కూల్చివేతను అడ్డుకున్న అనేక చోట్ల ఆ స్థూపాలకు తెల్లని రంగులు వేసి శాంతి స్థూపాలుగా మార్చివేసారు. ప్రజలు ఒక ఉద్దేశంతో కట్టుకున్న స్థూపానికి మరో ఉద్దేశాన్ని ఆపాదించడం అంటే భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని కాలరాయడమే.

సాధారణంగా తల్లిదండ్రుల సమాధులను పిల్లలు కడుతూ వుంటారు. కానీ, బిడ్డల సమాధులను తల్లిదండ్రులు కట్టాల్సి రావడం పోరాట ప్రాంతాల్లో ఒక సాధారణాంశంగా మారింది. నిజానికి పోరులో ఒరిగిన వీరులకు తల్లిదండ్రులే స్థూపాలు కట్టుకునే అవసరం లేదు. ఎందుకంటే ఆ వీరులు ప్రజలందరికీ సంబంధించినవాళ్లు కనుక. కానీ, నిర్బంధం వల్ల ప్రజలంతా కలిసి కట్టుకునే పరిస్థితిలేనప్పుడు ప్రజలందరి సామూహిక మద్దతుతో తల్లిదండ్రులే కట్టుకుంటున్నారు. పోరాటంలో తమ బిడ్డలు ఒరిగిపోతే ఒక చేత్తో కన్నీరు తుడుచుకుంటూనే మరొక చేత్తో తమ బిడ్డల స్మృతినీ, స్ఫూర్తినీ పదిలంగా కాపాడుకోవడానికి స్థూపాలను కట్టుకుంటున్నారు. ఏ ఆశయాల కోసం తమ బిడ్డలు ప్రాణం ఇచ్చారో ఆ ఆశయాలను ప్రతిబింబించే విధంగా స్థూపంపై సుత్తీ కొడవలిని ప్రతిష్టించి, ఎర్రని రంగువేసి విప్లవ సాంప్రదాయాలతో స్థూపావిష్కరణ సభలు జరుపుతున్నారు. కానీ, పోలీసులు స్థూపాలు కట్టొద్దనీ, కట్టినా ఎర్రరంగు వేయవద్దనీ, సుత్తీకొడవలి పెట్టొద్దనీ కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. ఇది పిల్లలపట్ల తల్లిదండ్రులకు వుండే సెంటిమెంట్స్‌పై కూడా ఉక్కుపాదాన్ని మోపడం.

చనిపోయిన వాళ్ల గురించి ఏడ్వడం, తల్చుకోవడం వాళ్లు ఎలా బతికారో, ఎలా చనిపోయారో నలుగురికి చెప్పకోవడం అనేది ఒక ప్రజాస్వామిక హక్కు అని చెప్పకోనవసరంలేనంత సాధారణమైన అంశం. కానీ, ఆ సాధారణమైన అంశాన్ని కూడా ఉక్కుపాదంతో తొక్కిపెట్టడం వల్ల దాన్ని రాజకీయ హక్కుగా పోరాడి సాధించుకోవలసి వస్తోంది.

మనుషులను లేకుండా చేసి, వాళ్ల స్మృతి చిహ్నాలను కూడా లేకుండా చేయాలనుకోవడం వాడి పిరికితనం. భౌతికంగా మరణించి కూడా స్మృతులుగా స్మృతి చిహ్నాలుగా ప్రజలకు నాయకత్వం వహించడం అమరత్వపు గొప్పదనం. ఆ అమరత్వాన్ని మన నగర, పట్టణ, గ్రామ నడిబొడ్డున స్థూపాలుగా ప్రతిష్టించుకుందాం. అడ్డుపడే నిర్బంధాన్ని తీవ్రంగా ప్రతిఘటిద్దాం.

# అమరుల స్థూపాలు
# శత్రు గుండెల్లో డైనమైట్లు
# ప్రజల గుండెల్లో రగిలే జ్వాలలు !

హుస్నాబాద్ స్థూపం ఆసియాలోనే అతి ఎత్తయిన స్థూపం . దేశ, విదేశాలలోని విప్లవ ప్రజానీకం ఒక్కసారైనా చూసితీరాలనుకొనే స్థూపం. 1996లో గూగీవాథియోంగి చూసాడు దాన్ని . మీరిలా స్థూపం కట్టుకోగలిగారు అన్నాడు సంతోషంగా. మాకైతే ఆ అవకాశము లేదు అన్నాడు బాధగా . అప్పడికే ప్రభుత్వం దాన్ని కూల్చివేసే ప్రయత్నం చేసింది. కాని ప్రజలు తమ వీరోచిత ప్రతిఘటనతో దాన్ని నిలుపుకోగలిగారు. ఔను కదా లాటిన్ అమెరికా దేశాల నియంతలతో మన పాలకుల్ని పోల్చుకోలేము కదా కాబట్టే స్థూపాన్ని నిలుపుకోగలిగాము అనుకున్నారు కొంతమందయినా.

కాని ఆ భ్రమలు ఎన్నోరోజులు నిలువలేదు. హుస్నాబాద్ స్థూపాన్ని ప్రభుత్వం నిట్టనిలువునా కూల్చివేసింది.

ఏ నిర్మాణంలో నైనా కూల్చివేయడానికి ప్రభుత్వం కూలీలను నియమిస్తుంది. కాని స్థూపాలను కూలగొట్టడానికి మాత్రం సాయుధ పోలీసు మందను నియమిస్తుంది.

లేకుంటే స్థూపాన్ని కూల్చడం దానికి సాధ్యం కాదు.

ఎందుకంటే స్థూపం అంటే ఉత్త నిర్మాణం మాత్రమే కాదు కనుక.

స్థూపమంటే తమకోసమే బతికి తమ కోసమే మరణించిన వీరుల త్యాగాలకు ప్రజలిచ్చే రూపం. వాళ్ల స్మృతుల్ని తర తరాలకు అందించాలనే ఆరాటం.

స్థూపమంటే గుండెలవిసే సామూహిక శోకం. ఆ శోకాన్ని కసిగా, కర్తవ్యంగా మార్చుకొనే తీరు .

స్థూపమంటే సహచరుల ఎడబాటుతో పగిలిన గుండెలన్నిటినీ ఒక చోట కుప్పపోయడం. ఆ గుండెలకు నిబ్బరాన్ని నేర్పడం.

స్థూపమంటే శత్రువు పిరికి తనాన్ని హేళన చేయడం. వాడి ఓటమి ముఖాన్ని వాడికే అద్దంలో చూపించడం.

స్థూపమంటే యుద్ధానికి కాచుకొమ్మని చెప్పడం. రేపటి మా విజయ చిహ్నాన్ని ముందే కట్టుకున్నామని గర్వపడడం.

అందుకే స్థూపమంటే వాడికి కంటిలో నలుసు, పక్కలో బల్లెం, వాడి గోరీని వాడే చూసుకున్నంత ఉలికిపాటు.

అందుకే వాడు స్థూపాల్ని కూలగొడుతూ వుంటాడు. ప్రజలు వాటిని కడుతూ, కాపాడుతూ వుంటారు.

అవును ప్రజలు కడుతూ కాపాడుతూ వుంటారు. కడవెండి నడిబొడ్డున వెలసిన తెలంగాణా తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్థూపం నుంచి నేటి వరకు వందలాది స్థూపాలను ప్రజలు కట్టుకున్నారు. ఉద్యమంలో అమరులైన ప్రతి ఒక్కరిని స్థూపాలుగా నిలుపుకొని ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు తమంతట తామే ఒక ఉద్యమంలా కదిలి తమ చెమటనోడ్చి స్థూపాన్నే కట్టుకొంటున్నారు. కరీంనగర్ జిల్లా అమరుల స్మృతి చిహ్నంగా కట్టుకున్న హుస్నాబాద్ స్థూపాన్ని రోజుకు 80- 150 ప్రజానీకం కదిలి 11 నెలల పాటు శ్రమించి కట్టుకున్నారు. అయితే స్థూపాల్ని కట్టుకోవడమనేది శ్రమకూ, డబ్బుకూ సంబంధించిన వ్యవహారంగానే లేదు. ప్రధానంగా అది ప్రజలు తమ సాహసాన్ని ప్రదర్శించాల్సిన విషయంగా మారింది. స్థూపాల్ని కట్టుకోవడానికి ప్రజలు అక్షరాల యుద్ధమే చేయాల్సి వస్తుంది. నిర్జీవమైన స్థూపాలు ప్రజల్ని ఎంతగా ఉత్తేజితం చేయగలవో ప్రభుత్వాలకు తెల్సు కనుక స్థూపాలు కట్టకుండా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది. హుస్నాబాద్ స్థూపాన్ని కట్టుకుంటున్న కాలంలో ప్రజలు నాలుగు సార్లు తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అంత నిర్బంధాన్ని ప్రతిఘటించి ఆ స్థూపాన్ని కట్టి తీరడం ఒక సాహసమే.

వరంగల్ జిల్లా గూడిరేవులలో కొయ్యూరు అమరుల స్థూపాన్ని పోలీసు ప్రహరాల మధ్యనే వాళ్ల కళ్లు గప్పి రాత్రిళ్లు పనిచేసి కట్టుకున్నారు.

వరంగల్ జిల్లా కాల్వపల్లిలో కూడా ప్రజలు ఎంతో ప్రతిఘటనను ఎదుర్కొని స్థూపం కట్టుకున్నారు.

ఇలా అరెస్టులు, కేసులు, దెబ్బలు, తిట్లు, అవమానాలు, ఎన్నింటినో తట్టుకుంటూ కూడా స్థూపాలు